**LAKIREDDY BALI REDDY COLLEGE OF ENGINEERING**
**(AUTONOMOUS)**
**Accredited by NAAC with 'A' Grade (GPA: 3.20 out of 4), MHRD India Rankings NIRF-2022 (Rank-Band: 251-300)**
**Accredited by NBA under Tier-I (ECE, EEE, ME, CSE & IT), Approved by AICTE, New Delhi and Affiliated to JNTUK, Kakinada**
**L.B.Reddy Nagar, Mylavaram-521230, N.T.R Dist, Andhra Pradesh, India.**

## *DEPARTMENT OF NATIONAL SERVICE SCHEME*

**Name of the program :** Blood Donation camp

**Date:** 17-02-2024

**Venue: Servey Lab,** LBRCE, Mylavaram(Mandal),Krishna Dist.

**Total no.of Donors:** 60

**Activity Report**

LBRCE-NSS Unit had conducted a Blood Donation camp in association with CHC Mylavaram and donated 60 units of Blood to Government Hospital, Vijayawada on 17.02.2024. The college NSS Unit along with student volunteer's-initiated blood donation camp at LBRCE. Dr. K. Appa Rao Principal and Dr K Harinadha reddy Vice-Principal inaugurated the Event. Dr. B Siva Hari Prasad, NSS Programme Officer addressed the gathering and conveyed the precautionary measures after donation of blood. NSS Programme Officer, Dr. B Siva Hari Prasad coordinated with all department NSS in charges to make this programme a grand success. A total of 60 students have donated the blood and showed their kindness for blood required people.

**Snapshots of the Program**



**Dr. K. Appa Rao, Principal and Dr K. Harinadha Reddy, Vice-Principal inaugurated the Event**




**All the department In-charges participated the event.**




**Students donated the blood at Blood Donation camp**

**Press Report**

# రక్తదానం ఒక కుటుంబాన్ని కాపాడుతుంది



**నమస్తే -శ్రీతేజన్యూస్, మైలవరం:** ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న వ్యక్తికి రక్తదానం చేసినట్లయితే ఒక కుటుంబాన్నే కాపాడినట్లు అవుతుందని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు అన్నారు. కళాశాల వ్యవస్థాపకులు స్వర్గీయ లకిరెడ్డి బాలిరెడ్డి జయంతి సందర్భంగా శనివారం కళాశాలలో యన్.యస్.యస్.యూనిట్, గవర్నమెంట్ హాస్పిటల్ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థిని.విద్యార్థులు రక్త దానం చేయటం వల్ల ఆపదలో ఉన్న వారిని, పేద వారిని ఆదుకుని తద్వారా వారి జీవితాలలో వెలుగులు నింపిన వారవుతారని తెలిపారు. ఆరోగ్య వంతులుగా వున్న యువతీ,యువకులు స్వచ్ఛందంగా రక్త దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛందంగా రక్త దానం చేయటం వల్ల ప్రమాదాలలో ఉన్న వారికి పునర్జన్మ అందించిన వారు అవుతారన్నారు. రక్త దానం చేయడంలో ఉన్న అపోహాలను తొలగించుకొని రక్తదానం చేయుటకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ బ్లడ్ బ్యాంకు అధికారిని ఎస్.కె అస్మా మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులకు రక్తదానం చేసిన తర్వాత రక్తం త్వరగా ఉత్పతి అవటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కళాశాల యన్. యస్.యన్.ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.శివ హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడిన వారికి, ఆస్పత్రిలో వివిధ కారణాల వలన చికిత్స పొందుతున్న వారికి తమ కళాశాల యన్.యన్.యన్.యూనిట్ ద్వారా ఎల్లవేళల సహాయం చేస్తున్నామని,రాబోయే రోజుల్లో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ శిబిరంలో 50 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు.రక్తదాన శిబిరాన్ని నిర్వహించినందుకు యన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్,ఎస్.ఉమామహేశ్వర రెడ్డి లను, రక్తదానం చేసిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు వైస్ ప్రిన్సిపాల్ డా.కె.హరినాథరెడ్డి అభినందించారు. ఈ శిబిరంలో కళాశాలలోని వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఈలో యన్.యస్.యస్ యూనిట్, గవర్నమెంట్ హాస్పిటల్ వారి సౌజన్యంతో రక్త దాన శిబిరం







మైలవరం, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) : లకిరెడ్డి బాలిరెడ్డి జయంతిని పురస్కరించుకొని కళాశాల యన్.యస్.యస్.యూనిట్, గవర్నమెంట్ హాస్పిటల్, విజయవాడ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను కళాశాల ప్రిన్సిపాల్.కె.అప్పారావు ప్రారంబించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ విద్యార్థిని, విద్యార్థులు రక్త దానం చేయటం వల్ల ఆపదలో ఉన్న వారిని, పేద వారిని ఆదుకోవచ్చుని తద్వారా వారి జీవితంలో వెలుగులు నింపవచ్చని ఆరోగ్యవంతులుగా వున్న యువతీ, యువకులు స్వచ్ఛందంగా రక్త దానానికి ముందుకు రావాలని తెలిపారు అలాగే స్వచ్ఛందంగా రక్త దానం చేయటం వల్ల ప్రమాదాలలో ఉన్న వారి జీవితానికి తిరిగి పునర్జన్మను ప్రసాదించవచ్చని రక్త దానంలో ఉ న్న అపోహలను తొలగించుకొని రక్తదానం చేయుటకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. గవర్నమెంట్ హాస్పిటల్ మెడికల్ బ్లడ్ బ్యాంకు ఆఫీసర్ .ఎస్ కె ఆస్మా విద్యార్థిని, విద్యార్థులకు రక్తం త్వరగా ఉత్పతి అవటానికి ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు. కళాశాల యన్.యస్.యస్.ప్రోగ్రాం ఆఫీసర్ .బి.శివ హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడిన వారికి, ఆస్పత్రిలో వివిధ కారణాల వలన చికిత్స పొందుతున్న వారికి తమ కళాశాల యన్.యన్.యన్.యూనిట్ ద్వారా ఎల్లవేళల సహాయం చేస్తున్నామని, రాబోయే రోజుల్లో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో 50 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈసందర్భంగారక్తదాన శిబిరాన్ని నిర్వహించినందుకు యల్.బి.ఆర్.సి.ఇ., యన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారి .బి.శివ హరి ప్రసాద్. .ఎస్.ఉమామహేశ్వర రెడ్డి లను మరియు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ .కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ .కె.హరినాథరెడ్డి అభినందించారు. రెడ్ క్రాస్ సొసైటీ, మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ & ట్రెజరరీ .గూడూరు నాగిరెడ్డి పాల్గొన్నారు .

| | |
|---|---|
| **Dr. B Siva Hari Prasad** | **Dr. K.Appa Rao** |
| **NSS Programme Officer** | **Principal** |